పేదింటి స్వప్నం సాకారం

తమకంటూ సొంతిల్లు ఉండాలనే ప్రతి పేదింటి స్వప్నం. దశాబ్దాలుగా నెరవేరని కలగా మిగిలింది. అయితే ఏ పేద కుటుంబం ఊహించని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ.లక్షలు విలువైన స్థలాన్ని ప్రైవేట్ లేఅవుట్లుగా మాదిరిగా తీర్చిదిద్ది, కేటాయించడమే కాకుండా.. పక్కా ఇళ్ల నిర్మాణానికి నగదు సాయంతో పాటు అవసరమైన మెటీరియల్‌ను కూడా అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సైతం లబ్ధిదారులకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఇళ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తున్నారు.


నూతక్కివారికండ్రిక జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణం

మండలంలో 26 పంచాయతీల్లో 29 లేఅవుట్లు
- 1,011 ఇళ్లు మంజూరు
- శరవేగంగా జగనన్న గృహ నిర్మాణాలు

చేజర్ల: ఏళ్ల తరబడి సొంతిళ్లు లేక బాడుగ ఇళ్లలో ఉంటూ ప్రతి నెల అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదలకు సొంతింటి కల నెరవేరుతోంది. పేదోడి కలను నిజం చేసే దిశగా ఊరూరా జగనన్న లేఅవుట్లతో ఏకంగా కాలనీలే ఏర్పాటయ్యాయి. పేదలకు ఇంటి స్థలాలను కేటాయించడమే కాకుండా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంకల్పించింది. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం కింద మండలంలోని 26 పంచాయతీల్లో 29 జగనన్న లేఅవుట్లను ఏర్పాటు చేశారు. మొత్తం 1,011 ఇళ్లు పేదలకు మంజూరు కాగా శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. అన్ని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం బేస్‌మెంట్ లెవల్ నుంచి జరుగుతోంది. మండలంలో అత్యధికంగా చేజర్ల లేఅవుట్‌లో 121 ఇళ్లు, పుట్టుపల్లిలో 73 ఇళ్లు, కొలపనాయుడుపల్లిలో 68 ఇళ్లు మంజూరయ్యాయి. నూతక్కివారి కండ్రికలో 13 ఇళ్లు మొదట విడతలో మంజూరు కాగా కొన్ని ఇళ్లు శ్లాబ్ దశ దాటి ఫినిషింగ్ స్థాయిలో ఉన్నాయి. అన్ని లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు బేస్‌మెంట్ స్థాయికి చేరాయి. ఈ జగనన్న ఇళ్లకు ప్రభుత్వం రూ.1.80 లక్షల అందిస్తోంది. హౌసింగ్ డీఈ, ఏఈలు ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా పర్యవేక్షిస్తుంటారు.


నూతక్కివారి కండ్రికలో శ్లాబ్ పూర్తయిన జగనన్న ఇల్లు

లబ్ధిదారులకు అన్ని విధాలా సహకారం



ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నాం. సిమెంట్ స్టీలు, ఇసుక అందుబాటులో ఉంచి సరఫరా చేస్తున్నాం. వివిధ దశల్లో లబ్ధిదారులకు క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నాం. సొంతిల్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి కాంట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఇల్లు కట్టించి ఇస్తున్నారు.

– ప్రకాశ్, హౌసింగ్, ఏఈ

కష్టాలు తీరనున్నాయి..



సొంతిల్లు లేక చాలా సంవత్సరాల నుంచి బంధువులందరం ఒకే ఇంట్లో ఉంటున్నాం. చాలీ చాలని సంపాదనతో ఇబ్బందులు పడుతున్నాం. సొంతిళ్లు లేక ఇబ్బందులు పడుతున్నా.. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలువతో ఎట్టకేలకు మాకు జగనన్న లేఅవుట్ స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణం కోసం వివిధ దశల్లో రూ.1.80 లక్షలు ఇస్తున్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణం జరుగుతోంది.

– చుక్కా సుశీల, ఎన్‌వీ కండ్రిక

కల నెరవేరింది



ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇన్నాళ్లకు జగనన్న ప్రభుత్వం మాకు ఇంటి స్థలం కేటాయించడమే కాక ఇంటిని నిర్మించుకునేందుకు ఆర్థిక సహకారం అందిస్తోంది. సొంతిల్లు నిర్మాణ దశలో ఉంది. జగనన్న లేఅవుట్లలో తాగు నీరు, కరెంట్ వసతులు కల్పిస్తున్నారు. ఇన్నాళ్లకు సొంతింటి కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది.

– సి.అంకమ్మ, ఎన్‌వీకండ్రిక

ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ

సోమశిల: అనంతసాగరం మండలం వైఎస్సార్‌సీపీ నేత బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి తండ్రి తిరుపాల్‌రెడ్డి మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఫోన్‌లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బట్రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

రీసర్వే పనులు త్వరగా పూర్తి చేయాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ ఎస్ కరుణకుమారి

సోమశిల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వే పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి రీసర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం అనంతసాగరం, దేవరాయపల్లి బిట్–1 పరిధిలోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆర్డీఓ వెంట తహసీల్దారు సుభాషిణి, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు ఉన్నారు.

క్లుప్తంగా

మేకపాటి ఆర్థిక సాయం


వెంకటాద్రి భార్యకు నగదు సాయం అందిస్తున్న మేకపాటి రాజారెడ్డి

ఉదయగిరి: మండలంలోని దుర్గంపల్లిలో ఇటీవల లివర్ సంబంధిత వ్యాధితో మృతి చెందిన బకీరు వెంకటాద్రి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి మంగళవారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఈ కుటుంబాన్ని మరింత ఆదుకుంటామని, పిల్లల చదువుకు కూడా తనవంతు సహాయం అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, స్థానిక నేతలు జి.శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

సచివాలయాల్లో డ్వామా పీడీ తనిఖీ

ఉదయగిరి: మండలంలోని శకునాలపల్లి, కృష్ణంపల్లి, నేలటూరు, ఉదయగిరి 1, 2, 3 గ్రామ సచివాలయాలను మంగళవారం డ్వామా పీడీ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల ప్రస్తుత వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఆయా వివరాలను ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ మల్లికార్జునరావు, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఓ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ సోషల్ ఆడిట్


మాట్లాడుతున్న డీఆర్పీ నరేష్

ఉదయగిరి: మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గానుగపెంటపల్లెలో మంగళవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం గ్రామ సభను సచివాలయంలో నిర్వహించారు. డీఆర్పీ నరేష్ తన బృంద సభ్యులతో పంచాయతీలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల్లో జరిగిన లోపాలను గుర్తించి రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. అనంతరం తనిఖీపై గ్రామ సభ నిర్వహించి లోపాలను వెల్లడించారు. పంచాయతీలో రూ.60 లక్షల విలువ చేసే పనులు జరిగాయని, వాటిని పరిశీలించామని ఆయన తెలిపారు.

రేపు గడపగడపకు మన ప్రభుత్వం

జలదంకి: మండలంలోని తిమ్మసముద్రంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి మంగళవారం తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరు అవుతారని తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

20న ఉపాధి ప్రజావేదిక

ఉదయగిరి: ఈ నెల 20న ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం నివేదికను ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే ప్రజావేదికకు మండలంలోని ఉపాధి హామీ పనులు చేసిన కూలీలు హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు: పట్టణంలోని క్రిస్టియన్‌పేట, మున్సిపల్ బస్టాండ్, హిల్ రోడ్డు, దళిత కాలనీల్లో బుధవారం మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్టియన్‌పేట, తదితర చోట్ల 5 ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో మరమ్మతుల కోసం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

ఉదయగిరి: బైక్ అదుపుతప్పిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని సున్నంవారిచింతల సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. ఉదయగిరికి చెందిన మాబుసా, మస్తాన్ కూలి పని నిమిత్తం దుంపవారిపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి పడింది. ఈ ఘటన వారిద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 సాయంతో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాబుసాకు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు తరలించారు.

మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లు అందిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- సమస్యల పరిష్కారానికే సచివాలయానికి రూ.20 లక్షలు
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి

ఉదయగిరి: 'ప్రతి నివాసిత ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగానే ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇందు కోసం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నారు' అని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గంగిరెడ్డిపల్లి, గానుగపెంటపల్లి, కొండాయపాళెం, వెంకట్రావుపల్లి, ఎస్సీ కాలనీ, దుర్గంపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యుత్ స్తంభాలు మార్చాలని, తాగునీటి సమస్య తీర్చాలని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి వైరస్ నివారణకు పటిష్ట చర్యలు తీసుకుని ప్రజలకు అండగా నిలిచారన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమమే ఏకైక సిద్ధాంతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేదల పక్షాన నిలబడింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా పరిపాలన సాగిస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు, ఆరోపణలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా రాబోవు ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లబ్ధిదారులకు ప్రజాసంక్షేమ బావుటా బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గానుగపెంట ఓబుల్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ఎంపీటీసీ జి.తిరుపతి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు గానుగపెంట వెంకటరమణమ్మ, నాయకులు జి.వెంగళరెడ్డి, ఎల్.అశోక్, నారపరెడ్డి, చెన్నయ్య, జి.శ్రీనివాసులురెడ్డి, కె.అబ్దుల్, సర్పంచ్‌లు ఎం.తిరుపతి, సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, నాయకులు మూలె వీరారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బిలకూట క్షేత్రంలో ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని మొక్కులు


బిలకూట క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

బిట్రగుంట: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి 2024లో మూడో సారి కూడా ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, మంత్రి పదవి అలంకరించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రసన్న వేంకటేశ్వరస్వామికి, ఉభయ దేవేరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు అభిమానులు స్వామి వారికి తలనీలాలు సమర్పిస్తామని మొక్కుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తూపిరి పెంచలయ్య, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య నాయుడు, మేకల శ్రీనివాసులు, కర్తం సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బండ్ల సురేష్, బత్తల శ్రీనివాసులు, రామారావు, పందిపాటి అనిత, కనిగంటి సుజన, రావి సుప్రజ, ఇస్సారపు సావిత్రమ్మ, ద్వారం వెంగమ్మ, పెళ్లకూరు మురళీప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సాధనాల మాధవ, పాపన మల్లారెడ్డి, అమిరిశెట్టి వెంకయ్య, ఏకే సుందర్‌రాజు, ఎందోటి కొండయ్య, మల్లి మోహన్, లలితమ్మ, కోఆప్షన్ సభ్యులు నాయబ్‌రసూల్, కొండబిట్రగుంట దేవస్థానం మాజీ చైర్మన్ పాశం రవీంద్రబాబు, ఆకుల డేవిడ్‌పాల్, ఆవుల దావీదు, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న ఏఓ రవికుమార్

వరికుంటపాడు: మండలంలోని వరికుంటపాడు రైతుభరోసా కేంద్ర పరిధిలో మంగళవారం ఏఓ వి.రవికుమార్ సాగులో ఉన్న కంది, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కందిలో వెర్రి తెగులు గుర్తించి నివారణ చర్యలు వివరించారు. పంటలను రైతులు ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

వాహనాల వేలం


వేలం నిర్వహిస్తున్న సెబ్, సివిల్ పోలీసులు

సంగం: సంగం పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు బైక్‌లకు అధికారులు మంగళవారం వేలం నిర్వహించారు. ఎస్ఈబీ సీఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వేలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నెల్లూరు అధికారి రవికుమార్ పర్యవేక్షించారు. రవికుమార్ మాట్లాడుతూ వేలం వేసిన మూడు వాహనాలకు రూ.48,720 వచ్చిందని తెలిపారు. వేలంలో ప్రభుత్వం నిర్ణయించిన దాని కంటే 52 శాతం అధికంగా ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం, చేజర్ల ఎస్సైలు నాగార్జునరెడ్డి, మరిడినాయుడు, ఎస్ఈబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నృత్యశిక్షణా తరగతుల ముగింపు


భరత నాట్య నృత్యాలు చేస్తున్న బాలికలు

ఆత్మకూరు: పట్టణానికి చెందిన శ్రీభారతి సంగీత విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత నృత్య శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. సంస్థ నిర్వాహకులు అపర్ణ, చక్రవర్తి ప్రపంచ కూచిపూడి నాట్య దినోత్సవం, వెంపటి చిన్నసత్యం 94వ జయంతిని, దసరా సెలవులను పురస్కరించుకొని ఆసక్తిగల బాలికలకు తమ సంస్థ తరుపున నృత్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. సుమారు 80 మంది విద్యార్థినులు పాల్గొని శిక్షణ పొందారు. కార్యక్రమంలో ఏపీ జెన్కో డీఈఈ అనంతకృష్ణ, నృత్యకారుడు ఆనంద్, తెలుగు సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, మేధా పాఠశాల టీసీ వెంకట సుబ్బయ్య, పి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ అమృతోత్సవ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ

ఆత్మకూరు: ఏబీవీపీ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయవాడలో నిర్వహించనున్న అమృతోత్సవ వేడుకలకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆ సంఘ కార్యవర్గ సభ్యులు మంగళవారం పట్టణంలోని కాశీనాయన ఆశ్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నలిశెట్టి రాజశేఖర్, వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, కొల్లి మాధవనాయుడు, డి సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27న మండల సమావేశం

చేజర్ల: ఈనెల 27న మండల పరిషత్ సాధారణ సమావేశం జరుగునని ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలలిత మంగావారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు ఎంపీటీసీ, ప్రత్యేకాధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్యం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం కల్పించడమే ధ్యేయంగా ఇంటింటికి వెళ్లి జల్లెడ పడుతున్నట్లు పలువురు అభిప్రాయపడ్డారు. వైద్య పరీక్షల అనంతరం మెడికల్ కిట్లను అందజేశారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా సిఫార్సు చేశారు.


చేజర్ల: మడపల్లిలో మెడికల్ కిట్లను అందజేస్తున్న ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు


జలదంకి: అన్నవరంలో జగనన్న ఆరోగ్య కిట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


సోమశిల: జగనన్న ఆరోగ్య సురక్షలో మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ


వరికుంటపాడు పెద్దిరెడ్డిపల్లిలో మెడికల్ కిట్లు అందజేస్తున్న నాయకులు, అధికారులు


కలిగిరి: సిద్ధనకొండూరులో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శిరీష, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తదితరులు


ఉదయగిరి: బిజ్జంపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారిణి శివకల్పన

పోలేరమ్మకు పాల పొంగళ్లు



పోలేరమ్మకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

మర్రిపాడు: మండలంలోని పొంగూరు గ్రామదేవత పోలేరమ్మ ఆలయంలో మంగళవారం 41వ రోజు పాల పొంగళ్లు కోలాహలంగా నిర్వహించారు. ఉదయం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మేళతాళాలతో ఊరేగింపుగా సాగి అమ్మవారి గుడి వద్దకు చేరుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్లు పెట్టి తీర్థప్రసాదాలు స్వీకరించి, నైవేద్యాలు సమర్పించారు.

జగన్మాత.. పాహిమాం పాహిమాం

శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం దేవీ ఆలయాల్లో వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులను దర్శనమిచ్చారు. మహిళలు సామూహికంగా కుంకుమార్చనలు చేశారు. ఆత్మకూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా, అలఘునాథస్వామి ఆలయంలో అన్నపూర్ణగా, జ్వాలాముఖి ఆలయంలో భవానీమాతగా, పంటవీధి రామాలయంలో పార్వతిదేవి అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



ఆత్మకూరు: గౌరీ అలంకారంలో అన్నపూర్ణ


మర్రిపాడు: అన్నపూర్ణాదేవిగా ఇంద్రాక్షి అమ్మవారు


సంగం: సంగమేశ్వరాలయంలో లక్ష్మీదేవి అలంకారంలో కామాక్షితాయి


ఉదయగిరి: పరమేశ్వరాలయంలో అన్నపూర్ణగా పార్వతీదేవి


కలిగిరి: తెల్లపాడులో లలిత త్రిపుర సుందరిగా భద్రకాళీ అమ్మవారు


వరికుంటపాడు: చంద్రఘంటదేవిగా మానసాదేవి


వరికుంటపాడు: కామాక్షిదేవి అలంకరణలో నాగారపమ్మ